**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం**

**సంక్షిప్తి**

సాధారణ పరిపాలన (అ.గో.-ఎఫ్) శాఖ – రూ.55.00 లక్షలతో రాజమహేంద్రవరంలోని ప్రస్తుతము ఉన్న అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము రెండవ అంతస్తు నిర్మాణమునకు మరియు రూ.14.89 లక్షలతో తిరుపతిలోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము 2వ అంతస్తులో కొంత భాగం నిర్మాణమునకు అనుమతి – డైరెక్టరు జనరలు, ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ, విజయవాడ వారికి పరిపాలన పరమైన మంజూరు ఉత్తరువులు - జారీ చేయడమైనది.

---

**సాధారణ పరిపాలన (అ.గో.ఎఫ్) శాఖ**

**జి.ఓ.ఆర్‌టి.నెం.243** **తేదీ :04-02-2019**

**ఈ క్రింది వాటిని చదవండి:**

1. జి.ఓ.ఎంఎస్.నెం. 44, జి.ఏ (ఎస్ సి.ఎఫ్) శాఖ, తేదీ : 16-03-2018
2. జి.ఓ.ఎంఎస్.నెం. 81, జి.ఏ (ఎస్ సి.ఎఫ్) శాఖ, తేదీ: 06-06-2018
3. జి.ఓ.ఆర్‌టి నెం. 2608 జి.ఏ (ఎస్‌సి.ఎఫ్) శాఖ, తేదీ: 12-12-2018
4. జి.ఓ.ఆర్‌టి నెం. 2609 జి.ఏ (ఎస్‌సి.ఎఫ్) శాఖ, తేదీ: 12-12-2018
5. అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు, విజయవాడ వారి లేఖ సంఖ్య 12/డిడి (ఇంజినీరింగ్)-అ.ని.శా./2015-16, తేదీ: 20-12-2018.

---

**ఉత్తరువులు :**

విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు కార్యాలయానికి పై 1వ నిర్దేశంలోని జి.ఓ.లో అవినీతి నిరోధక శాఖను పటిష్టపరచుటకుగాను అదనపు పోస్టులను ప్రభుత్వం మంజూరు చేసింది.

2. ప్రభుత్వం పై 1 నిర్దేశంలోని జి.ఓలో మంజూరు చేసిన అదనపు సిబ్బందికి వసతిని కల్పించుటకు వీలుగా, 2018-19 ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేటాయింపు చేసిన రూ.5.00 కోట్ల బడ్జెటు నుండి తిరుపతిలోని (మొదటి అంతస్తు), ఏలూరులోని (1వ అంతస్తులో ఉత్తర దిక్కున ఉన్న మిగులు పని) మరియు విశాఖపట్నం లోని (3వ అంతస్తుపై ) ప్రస్తుతము నూతనముగా నిర్మించి ఉన్నట్టి భవనములపై గోడలతో సహా ఇల్లు కట్టిన భాగంపై (plinth area), నిర్మించుటకు గాను వరుసగా రూ.35.00 లక్షలు, రూ.13.00 లక్షలు మరియు రూ.61.00 లక్షల (మొత్తముగా

రూ.109.00 లక్షలు)కు పై నిర్దేశములలోని 2, 3, 4 జి.ఓలలో ప్రభుత్వం పరిపాలనాపరమైన ఉత్తరువులు మంజూరు చేసింది.

3. విజయవాడలోని ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు వారు పై 5వ నిర్దేశంలోని లేఖలో అదనపు సిబ్బందికి వసతిని సమకూర్చుటకు రూ.55.00 లక్షలతో రాజమహేంద్రవరంలో ప్రస్తుతము ఉన్నట్టి అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము రెండవ అంతస్తు మరియు రూ.14.89 లక్షలతో తిరుపతిలోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము 2వ అంతస్తులో కొంత భాగం నిర్మించుటకు పరిపాలనా పరమైన మంజూరు ఉత్తరువులు జారీ చేయవలసినదిగా కోరినారు. రూ. 5.00 కోట్ల బడ్జెట్ అంచనాలకు పైబడి అధికంగా అగు వ్యయాన్ని రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేటాయించబడు బడ్జెటు నుండి వినియోగించబడునని కూడా ఆయన తెలిపినారు.

4. ప్రభుత్వం, సదరు ప్రతిపాదనను జాగ్రత్తగా పరిశీలించిన మీదట, ప్రస్తుత 2018-19 ఆర్థిక సంవత్సరంలో లభ్యంగా ఉన్న రూ.5.00 కోట్ల బడ్జెట్ అంచనాలకు మించి అయ్యే ఖర్చును రాబోయే ఆర్థిక సంవత్సరంలో కేటాయించబడు బడ్జెట్ నుండి వినియోగమునకు లోబడి, డైరెక్టరు జనరలు, అవినీతి నిరోధక శాఖ, విజయవాడ వారు కోరిన విధముగా అదనపు సిబ్బందికి వసతిని సమకూర్చుటకుగాను రూ. 55.00 లక్షలతో (రూపాయలు యాబది ఐదు లక్షలు మాత్రమే) రాజమహేంద్రవరంలో ప్రస్తుతము ఉన్న అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము రెండవ అంతస్తు నిర్మాణము మరియు రూ.14.89 లక్షలతో (రూపాయలు పదునాలుగు లక్షల ఎనబది తొమ్మిది వేలు మాత్రమే) తిరుపతిలోని అవినీతి నిరోధక శాఖ కార్యాలయ భవనము 2వ అంతస్తులో కొంత భాగం నిర్మించుటకు గాను ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు, విజయవాడ వారికి ఇందుమూలంగా పరిపాలనా పరమైన అనుమతి ఉత్తరువులు మంజూరు చేయడమైనది.

5. పై 4వ పేరాలో మంజూరు చేసిన మొత్తమునకు అగు ఖర్చును "ఎంహెచ్ – 4070 - ఇతర పరిపాలక సేవలపై మూలధన పరివ్యయం - ఎంహెచ్ 800 - ఇతర వ్యయం - జి.ఎస్.హెచ్(11) – సాధారణ రాష్ట్ర ప్రణాళిక – ఎస్‌హెచ్ (12) – ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ భవనాల నిర్మాణం – 530/531 – ఇతర వ్యయం" పద్దు నుండి వినియోగించ వలెను.

6. ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక శాఖ డైరెక్టరు జనరలు, విజయవాడ వారు ఇందు విషయమై అవసరమగు చర్యను తీసుకొని, రేంజి కార్యాలయముల వారీగా సంబంధిత బిల్లులు, ఓచర్లతో పాటుగా ఇప్పటి వరకు ఇచ్చిన పరిపాలనా పరమైన మంజూరులకు ఖర్చుచేసిన వ్యయమునకు వినిమయ పత్రములను సమర్పించ వలెను.

7. ఈ ఉత్తరువులు, ఆర్థిక (ఎఫ్ఎంయు-సా.ప.శా.I) శాఖ వారు తమ యు.ఓ.సంఖ్య. ఎఫ్ఎంయుఓపిసి/8/ 2019-ఎఫ్ఎంయు-జిఏడి.I, తేదీ 21-01-2019 నందు ఇచ్చిన సమ్మతి మేరకు, జారీ చేయడమయింది.

**(ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర్నర్ గారి ఉతర్వుల మేరకు వారి పేరు మీదుగా జారీచేయడమైనది)**

**శ్రీకాంత్ నాగులాపల్లి**

**ప్రభుత్వ కార్యదర్శి (రాజకీయ)**

డైరెక్టరు జనరలు,
అవినీతి నిరోధక శాఖ,
ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.

**ప్రతులు :**

ఖాతాలు మరియు చెల్లింపుల అధికారి, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.
ఖజానా మరియు ఖాతాల శాఖ డైరెక్టరు, ఆంధ్రప్రదేశ్, ఇబ్రహీంపట్నం, విజయవాడ వారికి.
అకౌంటెంట్ జనరల్, ఆంధ్రప్రదేశ్, విజయవాడ వారికి.
ఆర్థిక (ఎఫ్ఎంయు- సా.ప.శా.-I)/(బడ్జెట్.I) శాఖ, ఆంధ్రప్రదేశ్ సచివాలయం, వెలగపూడి వారికి.
ప్రభుత్వ కార్యదర్శి (పొల్) వారి వ్యక్తిగత కార్యదర్శి వారికి.
ఎస్.ఎఫ్/ఎస్.సి.

//ఉతర్వుల మేరకు జారీచేయడమైనది//

**విభాగాధికారి(ఎస్.సి.)**